విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181,
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 16 జులై 2024 పేజీలు : 4 వెల : 2.00

## 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆలయంలో
## తెరుచుకున్న రహస్య గది తలుపులు..



**మన వార్త** యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న ఒడిశాలోని విశ్వప్రసిద్ధ శ్రీక్షేత్రంలో పూరీ జగన్నాథుని రత్నభాండాగారాన్ని వేళ 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆలయంలోని రహస్య గది తలుపులు మెజిస్ట్రేట్ సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా స్వామివారికి చెందిన విలువైన వస్తువుల్ని లెక్కించేందుకు 11మందితో ఏర్పాటు చేసిన బృందానికి సారథ్యం వహిస్తున్న ఒడిశా హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ మాట్లాడారు. మేజిస్ట్రేట్ సమక్షంలో గది తాళాలు పగలగొట్టిన తర్వాత తమ బృందం గదిలోకి ప్రవేశించిందని తెలిపారు. ఆ 'రహస్య గది' లోపల భాండాగారానికి పాములు కాపలాగా ఉన్నాయంటూ పెద్ద ఎత్తున జరిగిన ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. తమ బృందంలో ఏడెనిమిది మంది ఆలయ మేనేజ్‌మెంట్ సభ్యులు ఉన్నారని.. వీరంతా బహుడా యాత్ర సన్నహాల్లో బిజీగా ఉన్నందున తనిఖీలకు, ఆభరణాల తరలింపునకు తగిన సమయం లభించలేదని చెప్పారు. అందువల్ల దేవతామూర్తుల ఆభరణాలు, విలువైన రత్నాలను తరలింపునకు మరో తేదీని నిర్ణయిస్తామని తెలిపారు. శ్రీ జగన్నాథ్ ఆలయం పాలనాధికారి అరవింద పాఢి మాట్లాడుతూ.. అవుటర్ ట్రెజరీలో భద్రపరిచిన ఆభరణాలను ఆలయం ప్రాంగణం లోపల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. ఆ తర్వాత దీనికి మెజిస్ట్రేట్ సమక్షంలో సీలు వేసినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. పెంచిన తల్లి సన్నిధిలో జగన్నాథుని లీలలు ఆదివారంతో ముగియడంతో సోమవారం బలభద్ర, సుభద్ర, సుదర్శనులతో కలిసి స్వామి శ్రీ క్షేత్రానికి బయల్దేరారు. నందిఘోష్, తాళధ్వజ, దర్పదళన్ రథాలపై చేరుకోనున్నారు. ఈ వేడుకనే బహుడా యాత్రగా పేర్కొంటారు. ఇప్పటికే ఈ యాత్ర కొనసాగుతోంది. దాదాపు 8లక్షల మంది భక్తులు పాల్గొంటారనే అంచనాలతో అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


## రైతులకు రేవంత్ సర్కార్ శుభవార్త..



**మన వార్త** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాతలకు రెండు లక్షల రుణ మాఫీ చేసేందుకు ప్రభుత్వం నడుంబిగించింది. ఈ మేరకు మార్గదర్శకాలను సైతం సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది.పీఎం కిసాన్ యోజన పథకాన్ని బేస్ చేసుకుని యూనిట్ వారీగా సర్కార్ రుణమాఫీ చేసేందుకు పక్కాగా పథకం రచిస్తున్నారు. అయితే, ఓ రైతు పేరు మీద రుణాలు గరిష్ఠంగా ఎన్ని ఉన్నప్పటికీ రెండు లక్షల వరకు మాఫీ చేయాలని నిర్ణయించారు. అందుకు ప్రామాణికంగా రేషన్ కార్డు, వ్యవసాయ శాఖ వద్ద ఇప్పటికే పొందుపరిచిన డేటాతో సరిపోల్చి రుణమాఫీ చేయనున్నారు. కాగా, ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదలైన మరు క్షణమే రుణమాఫీకి జిల్లాల వారీగా అధికారులు, సంబంధింత బ్యాంకు అధికారులతో కలిసి లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయనున్నారు. అనంతరం ఆ జాబితాలు గ్రామ పంచాయతీలు వేదికగా గ్రామ సభలో చర్చించిన తరువాతే అప్రువల్ కోసం జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్తాయి.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## తెలంగాణాకు భారీ వర్ష సూచన



మన వార్త :నైరుతి రుతుపవనాల కారణంగా ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. నేటి నుంచి ఐదు రోజుల పాటు తెలుగురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. నైరుతి రుతుపవనాలు బలపడటానికి తోడు.. అల్ప పీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్షాలు ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు అంటే జులై 18 వరకు ఈ వర్షాలు వలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని కొన్ని జిల్లాలకు వర్ష సూచన చేసింది. తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా పశ్చిమ, నైరుతి దిశల నుండి ఎక్కువ స్థాయిలో గాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపధ్యంలో రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బలమైన నైరుతి రుతుపవనాలకు తోడు.. సముద్ర మట్టానికి 3.1కి.మీ. నుంచి 7.6 కి.మీ. మధ్యలో ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణశాఖ చెప్పింది. రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

## బిఆర్ఎస్ కు షాక్
### కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరువు జులై 15(మన వార్త ప్రతినిధి ):** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏ పార్టీలో చేరుతారనే వచ్చిన అనేక ఊహాగానాలకు తెరపడింది హస్తం తీర్థం పుచ్చుకున్న గూడెం మహిపాల్ రెడ్డి పుకార్లకు స్వస్తి పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ తో 2014 సంవత్సరంలో పటాన్ చెరు నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన గూడెం మహిపాల్ రెడ్డి 2018 సంవత్సర శాసనసభ ఎన్నికల్లో రెండోసారి 2023సంవత్సర శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు కాగా అప్పటి వరకు అధికార పార్టీగా ఉన్న టీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవడంతో అధికారాన్ని కోల్పోయి అప్పటి వరకు ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాల గెలుపుతో అధికారాన్ని చేజిక్కించుకుంది. తరువాత 2024 సంవత్సరంలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఒక్క ఎంపీ స్థానాన్ని కూడా గెలవకుండా ఓటమి పాలయ్యింది. అనంతరం జరిగిన అనేక పరిణామాల మధ్య గూడెం మహిపాల్ రెడ్డి తన అనుచర గణంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నీలం మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఉద్రిక్తత..
## అరెస్టులు



**మన వార్త :రేవంత్ సర్కార్ పై నిరుద్యోగుల ఆగ్రహం హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న నిరుద్యోగుల ఉద్యమానికి తెలంగాణ ప్రభుత్వం స్పందించలేదు. గత కొన్ని వారాలుగా డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని రేవంత్ ప్రభుత్వం పైన నిరుద్యోగులు ఒత్తిడి తెస్తున్నా యధావిధిగా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు డీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. రాత్రంతా ఓయూలో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన పోస్టులు పెంచి మెగా డీఎస్సీ వేయాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని కోరుతున్న నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ షాక్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తిరిగి షాక్ కచ్చితంగా ఇచ్చి తీరుతాం అంటున్నారు నిరుద్యోగులు. ఉస్మానియా యూనివర్సిటీలో నిన్న రాత్రి అంతా ఆందోళన చేస్తూనే ఉన్న అభ్యర్థులు రేవంత్ సర్కారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వంపై నిరుద్యోగుల నిప్పులు టెట్‌కు, డీఎస్సీకి పొంతన లేని సిలబస్ ఉండడంతో ప్రిపరేషన్‌కు సమయం సరిపోవడం లేదని అభ్యర్థులు ఆందోళన బాట పట్టారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇబ్బందులు ఉండవని చెప్పి మహిళలను అర్ధరాత్రి రోడ్డు మీదకు ఈడ్చారని డీఎస్సీ మహిళా అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదీ కాంగ్రెస్ మా నిరుద్యోగులకు ఇస్తున్న బహుమానం నిరుద్యోగులకు 2 లక్షల కొలువులు ఇస్తామని చెప్పి అర్ధ రాత్రి రోడ్ల మీద కూర్చోవడమే కొలువులు చేశారని వారి ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. ఇదీ కాంగ్రెస్ మా నిరుద్యోగులకు ఇస్తున్న బహుమానం అంటూ మండిపడ్డారు. అర్ధ రాత్రి పూట మహిళలు మాకు చదువుకోడానికి సమయం ఇవ్వమని అడుగుతున్నారంటే అసలు మీ దౌర్భాగ్యపు పాలన ఎలా ఉందో అర్థమవుతుంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భార్యను కత్తితో పొడిచి చంపిన భర్త



**మన వార్త ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కలకాలం తోడుంటాని అగ్నిసాక్షిగా ఒక్కటైన భర్తే భార్యను కత్తితో పొడిచి అత్యంత కిరాతకంగా హతమార్చాడు. ఈ విషాదకర సంఘటన ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సాయిద్‌పూర్‌లో చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన యేసుల లక్ష్మణ్(32), సునీత పదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. కాగా, మద్యం మత్తులో లక్ష్మణ్ భార్యతో గొడవపడి సునీతను కత్తితో గొంతు కోసి చంపేశాడు. అనంతరం తాను కూడా అదే కత్తితో గొంతు కోసుకున్నాడు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉండటంతో రిమ్స్ హాస్పిట ల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాల వల్లే లక్ష్మణ్ దాడికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, లక్ష్మణ్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. సునీత మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆషాడం గోరింటాకుమెహందీ డిజైన్ కాంపిటీషన్



**గంభీరావుపేట,జూలై 15(మన వార్త(ప్రతినిది)** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి.విజయలక్ష్మి అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఆషాడం గోరింటాకు – మెహందీ డిజైన్స్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ఈ కాంపిటీషన్లో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ప్రస్తుత కాలంలో అమ్మాయిలకు మెహేంది డిజైన్స్ మంచి ఉద్యోగ మరియు ఉపాధి అవకాశంగా ఉందని, అదే విధంగా కాలనుగుణనంగా వాతావరణంలో వచ్చే మార్పులు వలన, మన శరీరం ఎలాంటి వ్యాధులకు గురికాకుండా గోరింటాకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వి.వాణి మేడం మాట్లాడుతూ అమ్మాయిలు ఉన్నత విద్యతోపాటు, మెహేంది డిజైన్స్ లాంటి వృత్తి విద్య కోర్సులు కూడా నేర్చుకోవాలని, వీటి ద్వారా భవిష్యత్తులో తొందరగా ఆర్థికంగా స్థిరపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ పిట్ల దాసు, శ్రీమతి. బి.శ్రీవల్లి, డా.ఆదివిష్ణు మనోహర్, శ్రీనివాస్, డా.బిక్షమయ్య,కృష్ణ ప్రసాద్, విజయ్, మహేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయున్ని పరామర్శించిన జక్కని సంజయ్



**శంకరపట్నం,జూలై 15 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కొరిమి వెంకటస్వామి ఇటీవల ప్రమాదవశత్తు జారిపడి కాలుకు విరిగిన సందర్భంగా వారిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్ కుమార్ ఆయన స్వగృహంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొంగోని అభిలాష్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం నాయకులు దుస్సా సాగర్,రామగిరి చంద్రకాంత్ లు ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గం ఏర్పాటు



**గంభీరావుపేట, జులై 15( మన వార్త ప్రతినిధి)**గంభిరావు పేట మండలంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో ముఖ్యంగా అధ్యక్షునిగా బోయిన గారి శ్రీనివాన్,ఉపాధ్యక్షుడిగా అక్కపల్లి వెంకటి ఘంటశంకర,ప్రధాన కార్యదర్శి గందరపు నరేష్,కోశాధికారిగా గంట రాములు,సంయుక్త కార్యదర్శి మే కార్తి అంజయ్య,కార్యవర్గ సభ్యులుగా గంట దేవయ్య బోయినగా రామచంద్రం సానా బాలయ్య గంట దేవయ్య.ఈ కమిటీకి ఆడక్ కమిటీ గంట అశోక్ గంట శీను మేకాతిమల్లేశం మరియు కుల బాంధవులు పాల్గొన్నారు.

## ములకలపల్లి ఎస్ ఐ రాజశేఖర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సిపిఐ నేతలు




**భద్రాద్రి కొత్తగూడెం,జూలై 15( మన వార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు )** నూతనంగా ములకలపల్లి పోలీస్ ఎస్ ఐ గా బాధ్యత లు తీసుకున్న రాజ శేఖర్ ను కలిసి అభినందనలు తెల్పిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, మండల సిపిఐ కార్యదర్శి ఎండీ యూసుఫ్, సహాయ కార్యదర్శి నరాటి రమేష్, నాయకులు అనునుముల సాయి, బానోత్ హర్యా, ఇమాన్యల్, బైరు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణపై అవగాహన



**శంకరపట్నం,జూలై 15(మన వార్తా ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో సీఐ పులి వెంకట్ సోమవారం డ్రగ్స్ మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం అవుతాయని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిఐ అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. యువత,విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని గుట్కాలు,మత్తు పదార్థాలు విక్రయించే,చలామణి అయ్యే ప్రాంతాల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు.ఆయన వెంట ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

**శంకరపట్నం,జూలై 15(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మొలంగుర్ గ్రామానికి చెందిన నాంపెల్లి రాజయ్య(60) ఇటీవల కాలుకు గాయం అవ్వగా గత కొద్ది రోజులుగా ప్రథమ చికిత్స చేయించుకుంటున్నాడు. ఈ క్రమంలో తమ బంధువులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేపిస్తున్నారు.సోమవారం గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కోనాయపల్లి లో తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి తీవ్రగాయాలు..



**వేములవాడ, జూలై 15 (మన వార్త ప్రతినిధి నందు రావు):**వేములవాడ మున్సిపల్ పరిధి కోనాయపల్లి లో ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడీ బావుపేట రామస్వామి అనే గీత కార్మికునికి తీవ్ర గాయాలు.హుటాహుటిన స్థానికులు, కుటుంబ సభ్యులు 108 కు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు.

# సచివాలయం ముట్టడికి పిలుపు...




**–బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్**

**ఉప్పల్, జూలై 15 (మన వార్త ప్రతి నిధి)** డీఎస్సీ వాయిదా గ్రూప్ 2, 3 పోస్టులను పెంచాలంటూ హైదరాబాదులో రెండు రోజులుగా నిరసనలు చేస్తున్న నిరుద్యోగులు ఈరోజు సచివాలయం ముట్టడి కొరకు పిలుపునిచ్చారు. వారికి మద్దతుగా వెళుతున్న ఉప్పల్ బిఆర్ఎస్వి నాయకులను అక్రమంగా వారినివాసంలో అరెస్టు చేసి ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. బిఆర్ఎస్వి నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో నిరసన తెలిపే మా గళాన్ని విద్యార్థుల పక్షాల కొట్లాడే మా గొంతులను అనచలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే ఈ ప్రభుత్వాన్ని తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు. డీఎస్సీ పరీక్షలను వాయిదా వేసి విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు. అరెస్ట్ వారిలో పార్టీ సీనియర్ నాయకులు పల్లె నర్సింగ్ రావ్, బోసాని పవన్ కుమార్,వేముల పరమేష్, తిరుమలేష్, యువజన నాయకులు సంతోష్, సురేష్, సీతారాజు,వినోద్ కుమార్,రాజు,శంకర్ తదితరులు ఉన్నారు.

## కొత్తగూడెంఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు జరిగిన అంగన్వాడి ధర్నా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన వార్త ప్రతినిధి జులై 15 తారీకు( మన వార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు)** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణం లో అంగన్వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా చేస్తూ పెంచిన జీతాలను 5వ తేదీలోపు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు ఒక లక్ష రూపాయలు పదవీ విరమణ ప్రయోజనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలోసహాయ కార్యదర్శి డి వీరన్న ఉపాధ్యక్షులు దొడ్డ రవి మరో సహాయ కార్యదర్శి కే సత్య జిల్లా కమిటీ సభ్యులు అంగన్వాడి యూనియన్ నాయకులు కళావతి శైలజ పద్మ కుమారి జుబేదా నాగమణి సుజాత రమా శశికళ నాగ లక్ష్మి రాణి తదితరులు పాల్గొన్నారు

## తుమ్మల కుమారస్వామి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు..



**కరీంనగర్, జులై15( మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లాలో 2007–08 బ్యాచ్ పోలీస్ మిత్రుల ఆర్థిక సహాయం. జమ్మికుంట పట్టణానికి చెందిన తుమ్మల కుమారస్వామి 2007బి08 బ్యాచ్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యాడు 17 సంవత్సరాలు వారి మిత్రులతో కలిసి మెలిసి ఉండేవాడు అకస్మాత్తుగా అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి మిత్రులందరు కలిసి అండగా ఉండాలని ఉద్దేశంతో వారి కుటుంబానికి 1,20,000/– రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కుమారస్వామి వారి మిత్రులందరితో కలిసి ఉన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆవేదనకు లోనయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడు తమను వదిలి వెళ్ళడం బాధాకర విషయం అని, వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. తుమ్మల కుమార స్వామి కుటుంబానికి కొంత ఆర్థిక భరోసాని కల్పించడం మా బాధ్యత అని చెప్పడం జరిగింది.వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రానున్న రోజులలో కూడా వారి కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా "అన్ని బంధాల కన్నా స్నేహబంధమే గొప్పది అని " రుజువు చేశారు వారి మిత్రులు. ఈ కార్యక్రమంలో 2007–08 బ్యాచ్ మేట్స్, స్థానిక స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 15 (మన వార్త ప్రతినిధి ఫాల్గుణ)** కొత్తగూడెం అర్బన్: మహిళా అభివృద్ధి –శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మ మాట– అంగన్వాడి బాట ర్యాలీని 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ ప్రారంభించారు. సోమవారం 11వ వార్డులో జరిగిన అంగన్వాడీల బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చేర్పించి మానసిక ఒత్తిడి లేని విద్యను అందించాలని కోరారు. పూర్వ పాఠశాల విద్యా కార్యక్రమాలలో భాగంగా రూపొందించిన పాఠ్య ప్రణాళిక అంశాలు ,బోధనా అంశాలు, పిల్లలకు మంచి అలవాట్లు, జ్ఞానంతో కూడిన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. వీటన్నింటిని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకి అందించడంలో ప్రోత్సహించాలని వారు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆటపాటలతో ఆనందంగా పిల్లలు ఇష్టపూర్వకంగా చదువులు నేర్చుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ బడిబాట కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సీత, ప్రభుత్వ పాఠశాల టీచర్స్ ఉష, ప్రెస్సిల సుందరి, జిఎన్ఎమ్ వసంత, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, తులసి బాయ్, రాధిక, హెల్పర్ మీనా, ఈశ్వరి, వార్డు యూత్ మనోజ్, ప్రశాంత్, బాబు సింగ్, భరత్, మరియు చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా తోటకూర అజయ్ యాదవ్



**మేడిపల్లి, జూలై 15 (మన వార్త ప్రతి నిది)** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకుంది. ఎన్నో రోజులుగా మేయర్ పీఠం దోబూచులాడుతూ ఎట్టకేలకు కాంగ్రెస్ చేజిక్కించుకుంది. నూతన మేయర్ గా తోటకూర అజయ్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ గా కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ఏకగ్రీవంగా కార్పొరేటర్లు ఎన్నుకున్నారు. తధానంతరం కార్పొరేషన్ లో ఇరువురు ప్రమాణ స్వీకారం చేశారు. మేయర్ అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాకు సహకరించిన కార్పోరేటర్లు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు నుండి బోడుప్పల్ కార్పొరేషన్ లో కొత్త నాందికి శ్రీకారం చుడతామని అన్నారు. బోడుప్పలు ప్రజలు ఎదుర్కొంటున్న తైబజార్ ను రద్దు చేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కొత్తగా ఎన్నికైన అభ్యర్థులను మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ , బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, వారి బృందాన్ని అభినందించారు. అనంతరం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. గజమాలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శ్రావణంలో బ్రేక్ దర్శనం భక్తుల కోసం అత్యాధునిక 96 వసతి గదులు..



**వేములవాడ, జూలై 15 (మన వార్త ప్రతినిధి నందు రావు):** శ్రావణ మాసంలో వేములవాడ రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటీడీఏ, వేములవాడ ఆలయ అభివృద్ధిపై వేములవాడ రాజన్న ఆలయ ఈఓ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఈఓ వినోద్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్ సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో ఈ శ్రావణ మాసంలో బ్రేక్ దర్శనం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ వెల్లడించారు. రాజన్న గుడి చెరువులో భక్తుల కోసం అత్యాధునిక వసతులతో రూ. 32 కోట్ల అంచనాలతో 96 గదులు నిర్మించనున్నామని, ఈ మేరకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. గుడి చెరువులో బండ్ అండ్ పార్క్ నిర్మాణంలో భాగంగా ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు. నటరాజ, సూర్య నమస్కారం విగ్రహాలు, అంఫీథియేటర్, ఇంటర్నల్ పాత్ వే, జోన్ వన్ ప్లాంటేషన్ పూర్తి కాగా, లాండ్ స్కేప్, గ్రానైట్ ఫ్లోరింగ్ తదితర పనులు 80 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. వీటీడీఏ పనుల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రూ. 2 కోట్లతో మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. రూ. 30 లక్షలతో రాజన్న ఆలయం సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తీర్చిదిద్దనునామని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తెలిపారు. ఇక్కడ ఆర్డీవో రాజేశ్వర్, టూరిజం శాఖ డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, రామేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్ అండ్ బీ ఏఈ సతీష్, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

# బుట్ట బొమ్మగా కాజల్ అగర్వాల్



**మన వార్త** అందాల ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ అమ్మడు ఎన్నో సినిమాల్లో చేస్తూ ప్రేక్షకులని బాగా కట్టుకుంది. రీసెంట్ గా భగవాన్ కేసరి మూవీలో హీరోయిన్ క్యారెక్టర్ చేసి బ్లాక్ బస్టర్ హిట్టును అందుకుంది. ఈ అమ్మడు మగధీర సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది. మిత్రవింద గా కుర్రవాళ్ల గుండెలు కొల్లగొట్టిన ఈ ముద్దుగుమ్మ తరువాత వరుస సినిమాలు చేస్తూ స్టార్ స్టేటస్ అందుకుంది. ఇక కెరియర్ పీక్ స్టేజ్ లో ఉన్న సమయంలోనే గౌతమ్ కిచ్లును వివాహం చేసుకుంది. వీరి ప్రేమకు గుర్తుగా ఓ కుమారుడు కూడా జన్మించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా కాజల్కు సంబంధించిన పలు ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. డిజైనర వేర్ ధరించిన కాజల్ ఫోటోలకు ఫోజులించ్చింది. అందులో కాజల్ ఎంతో అందంగా ఉంది. జుట్టుకు పువ్వులు కూడా ధరించి చాలా అందంగా కనిపిస్తుంది. గాజులు మెడలో చోకర్ పెట్టుకుని ఫోటోలో చాలా అందంగా కనిపిస్తుంది. ఇక ఆ ఫోటోలు చూసిన ఎటిజన్స్ వివాహ జరిగి ఓ ఓ బిడ్డకు జన్మనిచ్చిన కాజల్ అందం తగ్గలేదు. రోజురోజుకు చందమామ అందం మరింత పెరుగుతుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్కు కుమారుడు పుట్టిన గానీ తన అందం ఏమాత్రం తగ్గలేదు. కాజల్ చాలా అందంగా ఉంటుంది అంటూ ప్రేక్షకులు బాగా మెచ్చుకుంటున్నారు. ఈమె భగవాన్ కేసరిమూవీ లో మాత్రం చాలా అందంగా కనిపించింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. భగవాన్ కీసరి మూవీ లో చీరలోనే కనిపిస్తూ ఉంటుంది.

# బాధిత కుటుంబాలకు పర్వర్చించిన ఎమ్మెల్యే..



**జమ్మికుంట, జూలై 15( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శిరీష మామయ్య ఇటీవల అనారోగ్యం తో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే జమ్మికుంట మండలంలో పలు గ్రామాలలో ఇటీవల వివిధ కారణలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట టూరిజం మాజీ కార్పొరేషన్ చర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్,బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు ,సరిగోముల పావని వెంకటేష్ ,రాణి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇంద్రసేనా రెడ్డి ,మాజీ ఎంపీటీసీ లు మాజీ సర్పంచ్ లు బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్త తదితరులు ఉన్నారు.

# టీమిండియా కోసం రంగంలోకి దిగిన ఐసీసీ..!




**మన వార్త** ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. అయితే ఈ టోర్నీ ఆడేందుకు భారత్ పాకిస్థాన్ వెళ్తుందా లేదా అన్నది బీసీసీఐ ఇంకా ధృవీకరించలేదు. హైబ్రిడ్ మోడల్లో ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించాలని బీసీసీఐ ఐసీసీని కోరినట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు భారత్ మ్యాచ్లకు సంబంధించి ఐసీసీ భారీ ప్లాన్ వేసింది. నివేదికలను విశ్వసిస్తే.. టీమ్ ఇండియాకు ప్రత్యామ్నాయ వేదికగా UAE ICC పరిశీలిస్తోంది. టీమ్ ఇండియాను పాకిస్థాన్ వెళ్లేందుకు భారత ప్రభుత్వం అనుమతించే అవకాశం చాలా తక్కువ. ఇటువంటి పరిస్థితిలో ICC ఇప్పుడు కొన్ని ఎంపికలను పరిశీలిస్తోంది. భారత్ మ్యాచ్లను యూఏఈకి మార్చాలని ఐసీసీ ఆలోచిస్తోంది. నివేదికల ప్రకారం.. పాకిస్తాన్ నుండి యుఎఇకి వెళ్లే బృందాల కోసం ప్రత్యేక చార్టర్డ్ విమానాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. సెమీ-ఫైనల్స్, ఫైనల్లలో ఒకటి పాకిస్తాన్ వెలుపలికి మార్చే అవకాశం ఉంది. UAE గతంలో ICC T20 ప్రపంచ కప్ 2021, ఆసియా కప్ 2022కి ఆతిథ్యం ఇచ్చింది. ఈ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. భారతదేశం- పాకిస్తాన్ మధ్య చాలా కాలంగా రాజకీయ వాతావరణం ఆందోళనకరంగా ఉంది. దీని కారణంగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్లు జరగడం లేదు. ఐసీసీ టోర్నీల్లో మాత్రమే ఇరు జట్ల మధ్య పోటీ జరుగుతుంది. ఇదే పరిస్థితుల్లో ఛాంపియన్స్ ట్రోఫీని స్వయంగా నిర్వహించాలని పీసీబీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎనిమిది జట్లు అర్హత సాధించాయి. ఆతిథ్య పాకిస్థాన్తో పాటు భారత్, ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు ఇందులో పాల్గొంటాయి. ఇందుకోసం గడ్డాఫీ స్టేడియం లాహెూర్, రావల్పిండి, నేషనల్ స్టేడియం కరాచీలను ఎంపిక చేశారు.

# ఉల్లాసంతో మ్యాజికల్ ట్రీట్..



**మన వార్త** ఉల్లాసంతో మ్యాజికల్ ట్రీట్..'సరిపోదా శనివారం' నుంచి వచ్చిన ఫస్ట్ సింగిల్ 'గరం గరం' హీరో నాని ఫెరోషియస్ క్యారెక్టర్ని ప్రజెంట్ చేసింది. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి డివివి ఎంటర్టైన్మెంట్స్పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోరు సంగీతం అందించారు. మాస్ ఫీస్ట్ తర్వాత, మేకర్స్ తాజాగా సెకండ్ సింగిల్ 'ఉల్లాసం..' సాంగ్ని రిలీజ్ చేశారు. ఇది మ్యాజికల్ ట్రీట్ను అందిస్తుంది. ఇది క్లాసికల్, జాజ్ మ్యూజిక్ ఫ్యూజన్, రొమాంటిక్ ఇన్స్టంట్ నెంబర్ హిట్ అయ్యింది. విన్న వెంటనే ట్యూన్తో లవ్లో పడతారు. సనరే రాసిన లిరిక్స్ నాని, ప్రియాంక మోహన్ల ఫీలింగ్స్ని బ్యూటీఫుల్గా ఎక్స్ప్రెస్ చేస్తోంది. సంజిత్ హెగ్డే తన వోకల్స్తో పాటకు ప్రాణం పోయగా, కృష్ణ లాస్య ముత్యాల కూడా తన ఎక్స్ప్రెస్సీవ్ వాయిస్తో మ్యాజిక్ చేసింది. రిథమిక్ ఇన్స్టుమెంట్స్ చాలా బాగున్నాయి. ఇంటర్లూడ్లు చాలా కూల్గా ఉన్నాయి. మ్యాజికల్ త్రయం (కంపోజర్, సింగర్, లిరిక్ రైటర్) మనల్ని హ్యాపీ ట్రాన్స్లోకి తీసుకువెళుతుంది. నాని, ప్రియాంక మోహన్ల జంట తమ నేచురల్ ఎక్స్ప్రెషన్స్తో విజువల్స్కు బ్యూటీని యాడ్ చేశారు. ఆగస్ట్ 29న ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్గా విడుదల కానుంది.

# ఆక్రమణ భూములకు త్వరలో ప్రక్షాళన..




**జమ్మికుంట, జూలై 15( మన వార్త ప్రతినిధి):** ఆక్రమణకు గురైన భూములకు త్వరలో అధికారులు ప్రక్షాళన చేయనున్నట్లు కౌన్సిలర్ మల్లయ్య అన్నారు.జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంటలో జరిగిన భూ అక్రమాలు, కబ్జాలు ప్రభుత్వ భూముల ఆక్రమాలపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కు దృష్టికి తీసుకెళ్ళామని చెప్పారు. విచారణ చేపట్టేందుకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు .డీజేపీ కి లేఖ రాశారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో మున్సిపల్ లో జరిగిన అక్రమాలు అవినీతిపై పనులు చేయకుండా బిల్లుల చెల్లింపు, ముందస్తుగా బిల్లులు తీసుకోవడంపై మంత్రికి చెప్పినట్లు తెలిపారు. ఈ మేరకు

# నేత్రదాత చిదురాల వెంకటయ్య సంస్మరణ సభ...



**జమ్మికుంట, జులై15( మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నేత్రదాత చిదురాల వెంకటయ్య సంస్మరణ సభను వారి నివాసం జమ్మికుంట పట్టణంలో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు యం.నరహరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .నేత్రదాతకు నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన బంధు మిత్రులకు నేత్ర,అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించాము. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు, కోడండ్లు కీ.శే.సదాశివుడు- స్వరూపరాణి, కృష్ణ మూర్తి- రాధిక..భాస్కర్ - జ్యోతి , కూతుర్లు అల్లుండ్లు భాగ్యలక్ష్మి -కీ.శే. రాజన్న ,రమాదేవి- సుధాకర్ లకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తలు గర్రెపల్లి వెంకటేశ్వర్లు , శ్రీనివాస్ పాల్గొని సమాజహితం కోరి నేత్రదానం చేసిన చిదురాల కుటుంబానికి అభినందనలు తెలిపారు.వారిని స్ఫూర్తిగా తీసుకొని మరణానంతరం మార్కెట్లో లభించని నేత్ర,అవయవ,శరీర దానాలను చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని మనవి చేశారు.

# కుర్రాళ్ళు అది ప్రూవ్ చేశారుగా?




**మన వార్త** టీమిండియాలో కొత్త ప్రతిభకు కొదవలేదు అన్న విషయం తెలిసిందే. ఎప్పటికప్పుడు ఎంతోమంది ప్రతిభగల యువ ఆటగాళు తెరమీదకి వస్తూ తమ సత్తా ఏంటో నిరూపించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలోనే అదిరిపోయే ప్రదర్శన చేస్తూ ఆకట్టుకుంటూ ఉంటారు అన్న విషయం తెలిసిందే అయితే టీం ఇండియాకు తామే ఫ్యూచర్ స్టార్స్ అన్న విషయాన్ని కూడా తమ ఆట తీరుతో ఎప్పుడూ నిరూపిస్తూ ఉంటారు యంగ్ ప్లేయర్లు. ఇక ఈ మధ్యకాలంలో అయితే అటు టీమ్ ఇండియాలో ఛాన్స్ కోసం విపరీతమైన పోటీ ఏర్పడింది. ఏకంగా ఎవరికి వారేబెస్ట్ అన్న విధంగా ఆట తీరు కనబరుస్తూ ఉండడంతో టీమ్ ఇండియాలో ఎవరికి ఛాన్స్ ఇవ్వాలి అనే విషయం కూడా సెలెక్టర్లకు పెద్ద తలనొప్పిగా మారిపోయింది అన్న విషయం తెలిసిందే.అయితే టీమ్ ఇండియా ఫ్యూచర్ టీం ఎంత బలంగా ఉంది అన్నదానికి నిదర్శనంగా ఇటీవల ఒక విజయం నిలిచింది. మొన్నటికి మొన్న టి20 వరల్డ్ కప్ లో టీమిండియా రోహిత్ శర్మ కెప్టెన్సీ లో బరిలోకి దిగి టైటిల్ విజేతగా నిలిచింది. పొట్టి ఫార్మాట్లో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఇక ఈ రికార్డును అందుకోగలిగింది టీమిండియా. ఈ క్రమంలోనే ఇలా వరల్డ్ కప్ గెలిచిన వెంటనే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మరవీంద్ర జడేజా లాంటి సీనియర్ ప్లేయర్లు తమ అంతర్జాతీయ టి20 కెరియర్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో ఈ సీనియర్ ప్లేయర్లు లేకుండా టీమిండియా టి20 జట్టుఎలా ఉంటుందో అని అందరూ అనుకున్నారు. కానీ సీనియర్ ప్లేయర్లు లేకపోయినప్పటికీ అటు టీమ్ ఇండియా జట్టు మాత్రం ఎంతో బలంగా ఉంటుంది అన్న విషయం ఇటీవలే కుర్రాళ్ళ ప్రదర్శన చూస్తే అర్థమవుతుంది. ఇటీవల జింబాబ్వే పర్యటనకు గిల్ కెప్టెన్సీలో యంగ్ టీమ్ ఇండియా అటు పర్యటనకు వెళ్ళింది అన్న విషయం తెలిసిందే.